పట్టుబట్టారు.. కొలువులు కొట్టారు

- గ్రూప్-4 ఫలితాల్లో జిల్లావాసుల సత్తా

రమేశ్

అనూష

సురేశ్

ఓదెల/ముత్తారం, నవంబర్ 15: పలువురు యువతీ యువకులు పట్టుబట్టి గ్రూప్-4కొలువులుకొట్టారు. ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన వీరముష్టి రమేశ్ తెలంగాణ ప్రభుత్వంలో మొదటగా పంచాయతీ కార్యదర్శిగా ఎంపికై కాల్వశ్రీరాంపూర్ మండలం రాతుపల్లిలో ఉద్యోగంలో చేరాడు. అనంతరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇప్పుడు గ్రూప్-4 ఉద్యోగం రావడపై హర్షం వ్యక్తం చేశాడు. అలాగే గుంపుల గ్రామానికి చెందిన ఉరగొండ అనూష తల్లిదండ్రులు సదయ్య- సునీతలది వ్యవసాయ కుటుంబం. గ్రూప్-4ఉద్యోగం సాధించిన అనూషను గ్రామస్తులు అభినందించారు. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌కు చెందిన మోత్కూరి భూమయ్య-దేవేంద్ర పెద్ద కుమారుడు సురేశ్ తల్లిదండ్రులది వ్యవసాయం కుటుంబం. రంగారెడ్డి జిల్లాలో స్టాంప్‌అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా సురేశ్ ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు అభినందించారు.

ఎన్టీపీసీలో గుడి నిర్మాణంలో వివాదం

రాస్తారోకో చేస్తున్న హిందూవాహిని, వివిధ పార్టీల నాయకులు

జ్యోతినగర్, నవంబర్ 15: ఎన్టీపీసీ కృష్ణానగర్‌లోని బచ్‌పన్ స్కూల్ సమీపంలోని అమ్మవారి ఆలయ ట్రస్ట్ పేరిట ఉన్న భూమిలో ట్రస్ట్ సభ్యులు శుక్రవారం ఆలయ గుడి సముదాయ నిర్మాణానికి మట్టి పనులు చేపట్టారు. సమీపంలో భూమి ప్లాటు కలిగిన వ్యక్తి నిర్మాణ పనులను అడ్డుకున్నాడు. తనవెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను అక్కడ ఉన్న నగరపాలక డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, వారి తండ్రి సాగర్‌రావుతో పాటు ట్రస్ట్ సభ్యులు, హిందువాహిని కార్యకర్తలపై పోయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నది. పోలీసులు ఇరువర్గాలను స్టేషన్‌కు తరలించారు. అనంతరం హిందూవాహిని కార్యకర్తలు, ఆయా పార్టీల నేతలు ఆలయ నిర్మాణానికి మద్దతుగా, పోలీసుల నిరక్ష్య వైఖరికి నిరసనగా స్థానిక ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్ రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేశారు. ట్రస్ట్ పేరిట రిజిస్ట్రేషన్ కలిగిన భూమిలో ఆలయ నిర్మాణానికి అడ్డుపడిన సమీప భూమి యజమాని ఇందారపు శ్రీను తమపై పెట్రోల్ పోసిన పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ సతీశ్ ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను శాంతింపచేశారు. కేసు నమోదుపై ఎన్టీపీసీ ఎస్ఐని ఫోన్‌లో వివరణ కోరగా అందుబాటులో లేనని సమాధానం ఇవ్వగా, సీఐ అందుబాటులోకి రాలేదు. ఇక్కడ హిందూవాహిని, వివిధ పార్టీల నాయకులు తోట కుమార్, మిట్టపల్లి సతీశ్, గుండబోయిన లక్ష్మణ్, ఈదునూరి చిరంజీవి, పల్లికొండ నర్సింగ్, ప్రసాద్, పైడిరాజు, చింటు, బంటి, అనిల్, సత్యనారాయణ, ప్రసాద్, బండి తిరుపతి, తదితరులు ఉన్నారు.

డయల్ యువర్ డీఎంకు స్పందన

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్15: ఆర్టీసీ ప్రయాణికుల రవాణా సమస్యలపై చేపట్టిన డయల్ యువర్ డీఎంకు స్పందన లభించినట్లు గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాదాపుగా 25 ఫోన్‌కాల్స్‌లో రద్దీ ఎక్కువగా ఉన్న రూట్‌లు గోదావరిఖని-మణుగూరు, జమ్మికుంట, మంథని ఏరియాలో బస్సు ట్రిప్పులు పెంచాలని కోరినట్లు తెలిపారు. అలాగే కరీంనగర్ మార్గంలో డీలక్స్ బస్సులను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరినట్లు పేర్కొన్నారు. డిపోకు కొత్త బస్సుల రాకతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బస్సుల సంఖ్యను పెంచనున్నట్లు డీఎం తెలిపారు.

ఆశ్రమానికి సాయం

జ్యోతినగర్ (రామగుండం), నవంబర్ 15: గోదావరిఖనికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అనిత క్రాంతికుమార్ చిన్న కూతురు క్రితినందన పుట్టినరోజును పురస్కరించుకుని శుక్రవారం రామగుండంలోని తబితా ఆశ్రమంకు రూ.50వేల చెక్కు అందజేశారు. ఆశ్రమంలో చిన్నారుల మధ్య బర్త్‌డే వేడుకలు నిర్వహించారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెంట రాజేశ్, ఆశ్రమ నిర్వాహకులు భూక్యా విమల వీరేందర్ ఉన్నారు.

వైన్స్‌షాపును సీజ్ చేయండి

మంథని, నవంబర్ 15: మైనర్లకు మద్యాన్ని విక్రయిస్తున్న ఆర్ఆర్ వైన్స్ షాపుపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సీఐకి వినతిపత్రాన్ని అందించినట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతికుమార్ శుక్రవారం తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుంచి శ్రీపాదచౌక్ చౌక్ మార్గం మధ్యలో ఉన్న ఈ వైన్స్ నిబంధనలకు విరుద్ధంగా బాలురకు మద్యాన్ని విక్రయిస్తుందని ఆరోపించారు. అదే విధంగా బెల్టుషాపులకు సహకరించే విధంగా సమయపాలన లేకుండా షాపును కొనసాగిస్తున్నారని, ఈ వైన్స్ షాపుపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మంచి పుస్తకాలు చదవాలి

పెద్దపల్లి కమాన్, నవంబర్ 15: విద్యార్థులు, నిరుద్యోగులు, యువకులు ప్రతి నిత్యం పుస్తకాలు చదవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను వ్యవసాయ ఏఎంసీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూపతో కలిసి ప్రారంభించారు. అన్నిరకాల పుస్తకాలను చదివితే విజ్ఞానం పెంపొందుతుందన్నారు. ఇక్కడ గ్రంథాలయ జూనియర్ అసిస్టెంట్ ఎండీ గఫార్, క్లస్టర్ సీఆర్పీ వెంకటేశం, యూనుస్ ఖాద్రీ, సీహెచ్ స్వరూప, ఆర్ సంపత్ కుమార్, తదితరులు ఉన్నారు.

కొనుగోళ్లలో వేగం పెంచాలి

ఓదెల, నవంబర్ 15: ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్ నిర్వాహకులను కోరారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంతోపాటు లంబాడితండా, కొలనూర్, హరిపురం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఇక్కడ వెంట ఏవో భాస్కర్, ఏఈవోలు, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED HELPERS
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

CHANGE OF NAME
I, SANGITA SURESH FATING, W/o. SURESH FATING, R/o.D-55, NTPC, PTS, Jyothinagar, Ramagundam, have changed my name from GEETA GOVINDRAO SARODE to SANGITA SURESH FATING for all further purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పెద్దపల్లి రూరల్: రాగినేడు నాగలింగేశ్వర స్వామి ఆలయంలో సామూహిక సత్యనరాయణవ్రతం జరిపిస్తున్న పూజారులు

ఓదెల: మల్లన్న ఆలయంలో దీపోత్సవం

మంథని: గౌతమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా కార్తీకపౌర్ణమి వేడుకలు

- గోదారమ్మకు ప్రత్యేక పూజలు
- కిటకిటలాడిన ఆలయాలు
- దీపాలు వెలిగించి.. పటాకులు కాల్చి సంబురాలు

మంథని: గోదావరి నదిలో దీపాలు వదులుతున్న మహిళలు

మంథని: గోదావరి ఒడ్డున ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు

పాలకుర్తి: కోదండరామాలయంలో..

కార్తీక పౌర్ణమి వేడుకలను శుక్రవారం జిల్లావ్యాప్తంగా వైభవంగా జరుపుకొన్నారు. భక్తులు తెల్లవారుజాము నుంచే పవిత్ర గోదావరినదిలో పుణ్యస్నానాలు ఆచరించి గోదారమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళా భక్తులు గోదావరిలో దీపాలను వదిలిపెట్టి, గోదావరి ఒడ్డున ఉన్న ఉసిరికచెట్టు వద్ద 365వత్తులు వెలగించి ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల్లో మహిళలు దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఇళ్లలో భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకొని వాకిట్లలో దీపాలతో అలంకరించారు. రాత్రి పూట పలువురు నోములు నోచుకున్నారు. తర్వాత పటాకులు కాలుస్తూ ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకొన్నారు.

– మంథని/పెద్దపల్లి కమాన్/పెద్దపల్లి రూరల్/ జూలపల్లి/ కోల్‌సిటీ/ ఓదెల/ జ్యోతినగర్/ ఫర్టిలైజర్‌సిటీ/ కాల్వశ్రీరాంపూర్/ యైటింక్లయిన్‌కాలనీ/ కమాన్‌పూర్/రామగిరి/ధర్మారం/పాలకుర్తి/ ఎలిగేడు, నవంబర్15

ధర్మారం: కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

రామగిరి : ఉసిరి వనంలో భోజనాలు చేస్తున్న భక్తులు

కమాన్‌పూర్: ఆదివరాహస్వామి క్షేత్రంలో భక్తుల పూజలు

పక్కాగా సమాచారం సేకరించాలి

ఎలిగేడు: కొనుగోలు కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఎలిగేడు, నవంబర్ 15: సమగ్ర కుటుంబ సర్వేలో ఇంటింటి సమాచారాన్ని ఎన్యుమరేటర్లు పక్కాగా సేకరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మండల కేంద్రంతో పాటు నర్సాపూర్, ధూళికట్టలో శుక్రవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతోపాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును వేర్వేరుగా పరిశీలించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబ తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ బషీరొద్దీన్, అదనపు డీఆర్డీవో రవికుమార్, ఎంపీడీవో భాస్కర్‌రావు, ఏవో ఉమాపతి, ఏపీఎం సుధాకర్ ఉన్నారు.

ముత్తారం, నవంబర్15: ఓడేడులో సర్వేను ఎంపీవో కిరణ్ శుక్రవారం పరిశీలించారు. సర్వేను విజయవంతం చేయడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్యుమరేటర్లు అడిగిన ప్రశ్నలకు వివరాలు అందించాలన్నారు. సూపర్‌వైజర్లు సమన్వయంతో పనిచేసి సర్వే వివరాలను సేకరించాలన్నారు.

అలరింపజేస్తున్న ఎన్టీపీసీ స్వర్ణోత్సవాలు

జ్యోతినగర్, నవంబర్ 15: రామగుండం ఎన్టీపీసీలో యాజమాన్యం నిర్వహిస్తున్న సంస్థ స్వర్ణోత్సవాలు అలరింపజేస్తున్నాయి. శుక్రవారం రెండో రోజు రాత్రిపూట టౌన్‌షిప్‌లోని కాకతీయ అడిటోరియంలో శాస్త్రీయ నృత్య కళాకారులు ప్రదర్శన, భరతనాట్యం, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ఉద్యోగ కుటుంబాలను ఆకట్టుకుంటున్నాయి. ఈ స్వర్ణత్సవ వేడుకలు ఎన్టీపీసీ ప్రాజెక్టు డైరెక్టర్ షణుగ సుందరం ముఖ్యఅతిథిగా పాల్గొనగా, స్థానిక ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్, సదరన్ రీజియన్ ఈడీ కేదార్ రంజన్‌పాండు, జీఎంలు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఘనంగా కౌండిన్య మహర్షి జయంతి

మహర్షి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘ నేతలు

ఓదెల, నవంబర్ 15: మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో కౌండిన్య మహర్షి జయంతి వేడుకలను శుక్రవారం గౌడ కులస్తులు ఘనంగా జరుపుకొన్నారు. కౌండిన్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ గౌడ సంఘ అధ్యక్షుడు నాగపూరి రవిగౌడ్, శ్రీపతి మహేశ్‌గౌడ్, సతీశ్, రవి ఉన్నారు.

ఆరోపణల్లో నిజం లేదు

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 15: సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతామరామయ్య ఆరోపించడంలో నిజం లేదని ఐఎన్‌టీయూసీ సీనియర్ ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక సమస్యలు పట్టించుకోకుండా, యూనియన్లపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇక్కడ డివిజన్ ఉపాధ్యక్షుడు కొత్త సత్యనారాయణరెడ్డి, ధర్మపురి, దాస్, బాదవత్ శంకర్‌నాయక్, ఆకుల రాజయ్య, అవినాష్, లక్ష్మణ్‌రావు ఉన్నారు.

కొనసాగుతున్న సర్వే

జూలపల్లి, నవంబర్ 15: వారం నుంచి సమగ్ర కుటుంబ సర్వే ముమ్మరంగా కొనసాగుతున్నది. మొత్తం 13 జీపీల్లో 10,372 కుటుంబాలుండగా, ఇప్పటివరకు 5,500కుటుంబాల సర్వే పూర్తి చేసినట్లు ఎంపీవో అనిల్‌రెడ్డి వెల్లడించారు. సర్వే సమయంలో లేని ఇంటి యజమానులకు సమాచారం ఇచ్చి వివరాలు సేకరిస్తామని తెలిపారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

పెద్దపల్లి టౌన్, నవంబర్ 15: ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఎం ధ్యేయమని జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎరవెల్లి ముత్యంరావు పేర్కొన్నారు. శుక్రవారం బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఎం జిల్లా 3వ మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎన్టీపీసీ జ్యోతినగర్‌లోని సీతారాం ఏచూరి ప్రాంగణంలో నిర్వహించే సీపీఎం జిల్లా 3వ మహాసభకు జిల్లా నలుమూలల నుంచి కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇక్కడ సీపీఎం నాయకులు జ్యోతి, రవీందర్, అశోక్, శ్రవణ్, సూరజ్, ఇమ్రాన్, తదితరులు ఉన్నారు.

అంధకారంలో ఉప్పరపల్లికి వెళ్లే రోడ్డు

విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలి

సుల్తానాబాద్‌రూరల్, నవంబర్15: చిన్నకల్వల గ్రామపంచాయతీ పరిధిలోని ఉప్పరపల్లికి వెళ్లే రోడ్డు వెంట విద్యుద్దీపాలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. చిన్నకల్వల నుంచి ఉప్పరపల్లికి వెళ్లే రోడ్డుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. కానీ దీపాలను ఏర్పాటు చేయకపోవడంతో త్రీవ ఇబ్బందులను పడాల్సివస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు కార్యదర్శిని అడిగినా పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుద్దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై జీపీ కార్యదర్శి రణధీర్‌ను వివరణ కోరగా, వారం క్రితమే విద్యుద్దీపాలను ఏర్పాటు చేశామని, లైన్ సమస్య ఉందని, లైన్‌మైన్‌కు సమాచారం ఇచ్చి, దీపాలు వెలిగేలా చూస్తామన్నారు.

కూలిన వంతెన.. తప్పని తిప్పలు

జూలపల్లి, నవంబర్ 15: కుమ్మరికుంటలో ఎస్సారెస్పీ డీ-83 ప్రధాన కాలువకు రెండు వైపులా రైతులు వ్యవసాయ పనులకు వెళ్లడానికి 50ఏండ్ల క్రితం వంతెన నిర్మించారు. అయితే రెండు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలతో వంతెన కూలిపోగా, పంటపొలాలకు వెళ్లేందుకు రైతులకు తిప్పలు తప్పడంలేదు. కూలిన వంతెన దాటలేక.. దూరభారం ఎక్కువైతుందని ఆవేదన చెందున్నారు. పంట ఉత్పత్తులు, ఎరువులు తీసుకెళ్లడానికి అష్టకష్టాలు పడుతున్నామని వాపోయారు. ఇటీకైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కెనాల్‌పై కొత్త వంతెన నిర్మించాలని కోరుతున్నారు.

కుమ్మరికుంటలో డీ-83 ప్రధాన కాల్వపై కుప్పకూలిన కెనాల్ వంతెన ఇదే

తల్లి కిడ్నీ దానం చేసినా.. దక్కని కొడుకు ప్రాణం

రాము(ఫైల్)

పాలకుర్తి, నవంబర్ 15: నవ మాసాలు మోసి.. కనిపెంచిన కొడుకు కిడ్నీ వ్యాధితో బాధపడుతుంటే.. ఆ కన్నతల్లి తల్లడిల్లి కొడుకు కిడ్నీ దానం చేసినా కొడుకు ప్రాణం దక్కలేదు. దీంతో ఆ కుటుంబ బోరున విలపించింది. వివరాల్లోకి వెళ్తే.. పాలకుర్తి మండలం పుట్నూర్‌కు చెందిన పొన్నం రాము(35) ఏడాదిగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడానికి తల్లి సత్తమ్మ కిడ్నీ దానంచేయడంత సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నాడు. ఇటీవల రాముకు మళ్లీ లంగ్స్‌కు సంబంధించి అనారోగ్యం బారినపడడంతో కుటుంబ సభ్యులు నిమ్స్‌కు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. శవాన్ని ఇంటికి తరలించేందుకు డబ్బులు లేకపోవడంతో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సతీమణి, మక్కాన్ సింగ్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలీతా కూర్ అంబులెన్స్ ఏర్పాటుచేసి మృతదేహాన్ని స్వగ్రామం తరలించారు. రాముకు భార్య శ్యామల, కుమారుడు, కూతురు ఉన్నారు.

నా భర్తను బతికించండి

- వైద్య చికిత్సకోసం ఆపన్నహస్తం అందించండి

అచేతన స్థితిలో ఉన్న గౌస్‌పాషాతో భార్య, పిల్లలు

రామగిరి, నవంబర్ 15: కాలేయ వ్యాధితో అచేతన స్థితిలో ఉన్న నా భర్తను బతికించేందుకు దాతలు ఆపన్నహస్తం అందించాలని లద్నాపూర్‌కు చెందిన ఎస్కే రేష్మా వేడుకుంటున్నది. ఆమెకు భర్త గౌస్ పాషా, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అసలే నిరుపేద కుటుంబం, ఆపై విధి వక్రీకరించి కాలేయ సంబంధిత వ్యాధితో గౌస్ పాషా మంచాన పడ్డాడు. దీంతో అతడి భార్య రేష్మా ఇల్లు గడవడం కోసం కూలీ పనులకు వెళ్తున్నది. కరీంనగర్ ప్రభుత్వ దవాఖానలో చూపిస్తే వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లాలని సూచించడంతో అక్కడికి తీసుకెళ్లి పరీక్షలు చేయించగా పచ్చకామెర్లు అధికమై కాలేయానికి ఇన్ఫెక్షన్ సోకిందని వైద్యులు చెప్పారు. హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని డాక్టర్లు చెప్పడంతో నిస్సహాయ స్థితిలో ఉన్న ఆమె చేతిలో డబ్బులు లేక భర్తను ఇంటికి తీసుకువచ్చింది. వైద్య ఖర్చులకు రూ.30లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారని, దినసరి కూలీ పని చేసుకొని ఏలాగోలా కుటుంబాన్నిను పోషించుకుంటున్న తాను అంత డబ్బు ఎలా తీసుకవస్తానని కన్నీరు మున్నీరవుతుంది. దాతలు సాయం అందించి తన భర్తను కాపాడాలని కోరుతున్నది. సాయం చేయాలనుకునే దాతలు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా పాషా (81860 07873), హైమద్ (9347203969)కు నగదు పంపాలని వారు వేడుకుంటున్నది.

సుద్దాల విద్యార్థినుల ప్రతిభ

సుల్తానాబాద్‌రూరల్, నవంబర్15: 2024-బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సంగీత నాటక అకాడమీ, తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈ నెల 13, 14న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సంగీత, సాహిత్య, గాన, నృత్య, ఏకపాత్రాభినయం పోటీలలో సుద్దాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపారు. గ్రూప్ డాన్స్, వ్యాస రచన, గానంలో ప్రతిభ చూపిన ఎనిమిదో తరగతి విద్యార్థినులు డీ అనుదీప్తి, ఎం అనన్య, ఎం అవంతిక, జీ శ్రీవర్షిణి, ఏ అనన్య, ఆర్ మహితను హెచ్ఎం కోటేశ్వర్‌రావు అభినందించారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని/మంథని రూరల్, నవంబర్ 15: గ్రామాల్లోనే ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పేర్కొన్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమా, పుట్టపాక, బిట్టుపల్లి గ్రామాల్లోని కేంద్రాలను డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, నగరంపల్లిలోని కేంద్రాన్ని డైరెక్టర్ ఉడుత మాధవి-పర్వతాల్‌యాదవ్, సూరయ్యపల్లి, కాకర్లపల్లి, మహాబూబ్‌పల్లి, గద్దలపల్లి, గోపాల్‌పూర్‌లోని కేంద్రాలను సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. ఇక్కడ కౌన్సిలర్ నక్క నాగేంద్ర, నాయకులు ముస్కుల సురేందర్ రెడ్డి, పేరవేన లింగయ్య, కుడుదుల వెంకన్న, రేపాక శ్రీనివాస్, చెరుకుతోట రమేశ్, జంజర్ల గట్టయ్య, లక్ష్మణ్, మేదరవేన ఓదెలు, రేపాక శంకర్, కుమారస్వామి, అయిలి శ్రీనివాస్, చాట్లపల్లి సంతోష్, సవాయి గణేశ్, కన్నూరి సుదర్శన్, రేపాక శ్రీకాంత్, ఎడ్ల శ్రావణ్, నల్లి రాజయ్య, మధు, పూదరి సర్వేశ్, పోగుల మహేందర్, గువ్వల రాజమల్లు, కొప్పుల రాజయ్య, చంద్రు రాజమల్లు, దాసరి రాములు, మేడ రాజయ్య, పోరెడ్డి తిరుపతి రెడ్డి, దయ్యాల కొమురయ్య, తిరుపతి, నందం, సీఈవో అశోక్ కుమార్, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు సహకరించాలి

పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ పాలకవర్గ సభ్యులు

మంథని, నవంబర్ 15: పట్టణంలోని కొనసాగుతున్న అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమా సురేశ్‌రెడ్డి సూచించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కమీషన్లు తీసుకున్నారంటూ కొందు చేస్తున్న ఆరోపణల్లో నిజంలేదన్నారు. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో కరీంనగర్, హైదరాబాద్‌కు చెందిన వారికి పనులు అప్పగించామన్నారు. తర్వాత పట్టణంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇక్కడ మున్సిపల్ వైస్ చైర్మన్ బానయ్య, కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర, చొప్పకట్ల హన్మంతు, తదితరులు ఉన్నారు.

ఏఐటీయూసీలో చేరిన సివిల్ కార్మికులు

గోదావరిఖని, నవంబర్ 15: సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని సివిల్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు కాసరల్ల వెంకటి, భిక్షపతి శుక్రవారం సింగరేణికాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీలో చేరారు. వీరికి యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి ఎల్లాగౌడ్, బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోశం యూనియన్ కండువా కప్పి ఆహ్వానించారు.

జీఎంను కలిసిన టీబీజీకేఎస్ శ్రేణులు

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 15: సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా జీఎంగా బాధ్యతలు స్వీకరించిన బీ వెంకటయ్యను డివిజన్ ఉపాధ్యక్షుడు అయిలీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం జీఎంను కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంవీటీసీ డీజీఎం మురళీకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది జీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ టీబీజీకేఎస్ శ్రేణులు చెరుకు ప్రభాకర్‌రెడ్డి, ఐ సత్యం, బేతి చంద్రయ్య, రవీందర్ రెడ్డి, ముస్కుల అనిల్‌రెడ్డి, చల్లా రవీందర్, తదితరులు ఉన్నారు.

జీఎం వెంకటయ్యను సన్మానిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు